# ప్రసాద్‌కు అరుదైన గౌరవం



టెక్సాస్ : అమెరికాలోని భారతీయులకు గత రెండు దశాబ్దాలుగా ఇతోధికంగా సేవలు అందిస్తున్న ప్రసాద్ తోటకూరకు అరుదైన గౌరవం దక్కింది. 'డల్లాస్ కన్వెన్షన్ అండ్ విజిటర్స్ బ్యూరో' 'జాతీయ సలహా మండలి డైరెక్టర్ల'లో ఒకరిగా ప్రసాద్ను ఆ సంస్థ నియమించింది. ఈ అరుదైన పదవికి ఆసియా ఖండం నుంచి ఎంపికైన తొలి భారతీయుడు ప్రసాద్ తోటకూర కావడం విశేషం. ఈ పదవిలో ఆయన మూడేళ్ళు తన సేవలు అందిస్తారని డల్లాస్ కన్వెన్షన్ అండ్ విజిటర్స్ బ్యూరో ఒక ప్రకటనలో స్పష్టం చేసింది.

ప్రసాద్ తోటకూర గత 20 ఏళ్ళుగా ప్రవాస భారతీయులకు అనేక విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ మంచి నాయకునిగా పేరు తెచ్చుకున్నారు. మంచి స్వభావి, దూరదృష్టి గల ప్రసాద్ ఇండో అమెరికన్ సంబంధాలను మరింత పటిష్ఠం చేయడంలోను చక్కని కృషి నిర్వహిస్తున్నారని డల్లాస్ కన్వెన్షన్ అండ్ విజిటర్స్ బ్యూరో తన ప్రకటనలో ప్రశంసించింది. ఇమ్మిగ్రేషన్ తదితర అంశాల్లో ఎవరికి ఇబ్బందులు ఎదురైనా ప్రసాద్ తోటకూర పరిష్కరించడంలో ముందుంటారు. తన సేవా కార్యక్రమాలతో ప్రతి ఒక్కరి హృదయాల్లోనూ ప్రసాద్ తోటకూర నిరంతరం మెదులుతూనే ఉంటారు.